స్వమాన మాసము 15.05.2016

# స్వమాన వారము - 3

మనం శ్రేష్ఠ స్వమానధారులుగా అయ్యి స్వయాన్ని ఎంతగా సరళచిత్తంగా మరియు శక్తిశాలిగా చేసుకోవాలంటే సహజంగానే మనం మన మరియు ఇతరుల సమస్యలకు సమాధానమివ్వగలగాలి. మనం ఇతరులకు సమస్యగా అవ్వకూడదు, ఇతరులెవ్వరూ మనకు సమస్యగా అవ్వకూడదు. స్వమానంలో ఉండి మనం సమాధానపరుచుకుంటూ వెళ్ళాలి. స్వయాన్ని ఎంత మహాన్‌గా చేసుకోవాలంటే సమస్య మన ముందు నిలువలేకపోవాలి. ఈ విధంగా విఘ్న ముక్తంగా ఉంటూ ఇతరులనూ చేస్తూ మనం సంపూర్ణతను ప్రాప్తి చేసుకుందాము.

**మరి ఈ వారము మనం మళ్ళీ కర్మయోగం కోసం భిన్న భిన్న స్వమానాలను అభ్యసిద్దాం –**

**మొదటి రోజు** - నేను స్వరాజ్య అధికారి ఆత్మను... రోజంతటిలో 10 సార్లు భృకుటి సింహాసనంపై విరాజమానమై సర్వ కర్మేంద్రియాలను ఆదేశానుసారంగా నడిపించండి... నేను ఈ దేహానికి యజమానిని... స్వయాన్ని ఈ నషాలో స్థితి చేసుకోండి...

**రెండవ రోజు** - నేను పరమ పవిత్ర ఫరిశ్తాను.... అంతరిక్షంలో స్థితి అయ్యి పూర్తి ప్రపంచానికి వైబ్రేషన్లు ఇవ్వాలి...

**మూడవ రోజు** - నేను ఈశ్వరీయ సంతానమును... ఈశ్వరీయ కుల దీపమును... బాబా ప్రతి క్షణం నన్ను చూస్తున్నారు... బాబా సమీపత మరియు తోడును అనుభవం చేయండి...

**నాల్గవ రోజు** - నేను విశ్వ నాటకంలో హీరో పాత్రధారిని... ప్రపంచమంతా నన్ను చూస్తుంది... నా ప్రతి సంకల్పం, మాట మరియు కర్మలను అందరూ ఫాలో చేస్తున్నారు...

**ఐదవ రోజు** - నేను ఇష్ట దేవిని... మందిరాలలో జడ ప్రతిమల స్థానంలో నిల్చుని భక్తులందరి మనోకామనలను పూర్తి చెయ్యండి...

**ఆరవ రోజు** - నేను శివ శక్తిని... సర్వశక్తిమంతుడైన శివబాబాతో సదా కంబైన్డుగా ఉన్నాను... శివుని సేవ కోసమే నేను ఈ భూమిపై అవతరించాను...

**ఏడవ రోజు** - నేను శాంతి దూతను... పంచ మహా ద్వీపాలలోకి వెళ్ళి అక్కడ శాంతి ప్రకంపనాలను వ్యాప్తి చెయ్యండి...

- **ధారణ - బాబా సమానమైన మాటలు**
  - బాబా మాట్లాడే ఒక్కొక్క మాట మహావాక్యము, వరదాని, సుఖదాయి మాటలుగా ఉంటాయి అలాగే నేనూ అటువంటి మాటలే మాట్లాడాలి ఎందుకంటే నేను బాబా సమానంగా అవ్వాలి.
  - మాట్లాడుతున్న ప్రతిసారి ఈ మాటలు పాజిటివ్‌గా, శ్రేష్ఠంగా, జ్ఞానదాయిగా ఉన్నాయా అని పరిశీలించుకోండి.

- **కర్మయోగుల కోసం -** ఓ కర్మయోగుల్లారా! పూర్తి ప్రపంచానికి ఇప్పుడు మన యోగబలం చాలా అవసరము. ప్రపంచమంతా వికారాలు మరియు సమస్యల అగ్నిగుండంలో ఉంది. అందరూ దుఃఖిగా మరియు అశాంతిగా ఉండి ఆంతరికంగా త్రాహి-త్రాహి అంటున్నారు. వారికి మన యోగం యొక్క శీతల జలం చాలా అవసరం. కనుక కర్మయోగులుగా అయ్యి పూర్తి ప్రపంచానికి యోగ వైబ్రేషన్లను ఇవ్వాలి, ఇదే వర్తమాన సమయంలో చెయ్యవలసిన అతి పెద్ద సేవ.